క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చిలుకూరు : మండలంలోని బేతవోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బేతవోలు ఫీడర్ లైన్ మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామిశెట్టి శ్రీనివాస్‌రావు బుధవారం తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో బేతవోలు, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, జెర్రిపోతులగూడెం, పోలేనిగూడెం గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్



పోలింగ్ సిబ్బందితో తహసీల్దార్, ఎస్‌ఐ

చిలుకూరు : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు బుధవారం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల వ్యాప్తంగా 102మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వారి కోసం ఒక బూత్ ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనట్లు తహసీల్దార్ ధ్రువకుమార్, ఎస్‌ఐ సురభి రాంబాబుగౌడ్ తెలిపారు.

కుట్టుమిషన్ అందజేత

నడిగూడెం : మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన నిరుపేద మిరియాల రాంబాబు (23) గత ఏడాది విద్యుదాఘాతంతో మృతి చెందాడు. బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆర్థిక సహకారంతో మృతుడి భార్య త్రివేణికి రూ.15వేల విలువైన కుట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాతి గణేష్, పోలంపల్లి వీరబాబు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, కాసాని శ్రీనివాస్, సోమగాని రవి, ఎరగాని లింగయ్య, మిరియాల గురుస్వామి, సోమగాని పుల్లయ్య, అనంతుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆటోలు పంపిణీ



ఆటోల తాళాలను అందజేస్తున్న ఎన్‌ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు

చిలుకూరు : మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన నిరుపేదలు రెమిడాల అంబేద్కర్, నెమ్మాది నాగేశ్వరరావు, ఇట్టిమళ్ల మధు, రెమిడాల శ్రీకాంత్‌కు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి కుమారుడు, ఎన్‌ఆర్‌ఐ భాస్కర్‌రెడ్డి ఉచితంగా ఆటోలను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు చేయూతనిస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి, వనపర్తి రామారావు, రెమిడాల ఆనందరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ కమిటీ ఎన్నిక

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో బుధవారం ఆర్యవైశ్య మహాసభ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చల్లా వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బండారు సాంబశివరావును ఎన్నుకున్నారు. అనంతరం వారికి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు నూనె నాగన్న, జిల్లా నాయకుడు వంగవీటి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి నాగుపడిగె బహూకరణ



శివాలయానికి నాగుపడిగెను బహూకరిస్తున్న దాత

గరిడేపల్లి : మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలోని త్రిలింగేశ్వర దేవాలయానికి దాతలు నాగుపడిగను బుధవారం బహూకరించారు. పోనుగోడు గ్రామానికి చెందిన తుంగతుర్తి వెంకయ్యనారాయణమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు తుంగతుర్తి రామలింగాచారి రాణి దంపతులు రూ.20వేల విలువ గల ఇత్తడితో తయారు చేసిన బంగారు పూతతో ఉన్న నాగుపడిగను ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ కుక్కడపు శ్రీనివాస్, జోగు అరవిందరెడ్డి, ఆలుగుబెల్లి దేవిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ



నేరేడుచర్లలోని శివాలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న ప్రధాన అర్చకుడు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు శివాలయాలు బుధవారం శివ నామఃస్మరణతో మారుమోగాయి. భక్తులు తమ ఆరాధ్యదైవమైన శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా ఆలయాల్లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నేరేడుచర్ల : సోమప్ప దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మునగాల : శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



మఠంపల్లి : మట్టపల్లిలో శ్రీపార్వతీ రామలింగేశ్వరుల కల్యాణం



మునగాల : చెరువుగట్టు శివాలయానికి పోటెత్తిన భక్తులు



కోదాడరూరల్ : రెడ్లకుంట శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : పూజల్లో పాల్గొన్న భక్తులు



మఠంపల్లి : యాతవాకిల్ల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చిలుకూరు : శివాలయంలో ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



మునగాల : కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



మోతె : కూడలి సంగమేశ్వర ఆలయంలో భక్తులకు అన్నదానం



హుజూర్‌నగర్ : స్వామి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు



మఠంపల్లి : చౌటపల్లిలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు



నడిగూడెం : సిరిపురంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



హుజూర్‌నగర్ : భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు



గరిడేపల్లి : శివాలయంలో పూజలు..



నేరేడుచర్ల : సోమప్ప ఆలయానికి పోటెత్తిన భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : అన్నదానం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మఠంపల్లి : యాతవాకిల్లలో కోలాటం తిలకిస్తున్న గ్రామస్తులు

బాలకోటేశ్వరస్వామి జాతర ప్రారంభం



శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి

నడిగూడెం : మండలంలోని వల్లాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న 410ఏళ్ల నాటి శ్రీబాల కోటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకాలు చేపట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

చిలుకూరు : మండలంలోని దూదియాతండా గ్రామంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ మఠాధిపతులు పమ్మి బ్రహ్మయ్యచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన చేశారు. సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సమ్మి పోతులూరాచారి, ఉపేంద్రాచారి, పరిపూర్ణచారి, నాగబ్రహ్మాచారి, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో పలువురి చేరిక

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు మామిడాల సత్యనారాయణ, లింగాల సైదులుతో పాటు మరికొంత మంది కార్యకర్తలు బుధవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు దండోలు ధనుంజయ్, బయ్యం లింగయ్య, ఎస్‌డీ.బడే మియా, సంపెట కృష్ణమూర్తి, గాడుదల శ్రీను, పెరుమాళ్ల జానీ, నాతి బాలరాజు, కళింగారెడ్డి, కడారి సైదులు, నాగరాజు, కూతాలి లింగయ్య, లింగాల లక్ష్మయ్య, పరశురాములు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వరిపంటకు నీరు విడుదల చేయాలి

మునగాల : మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలైన వెంకట్రాంపురం, నేలమర్రి, తాడువాయి, ఈదులవాగుతండా గ్రామాలలో ప్రస్తుతం సాగుచేసిన వరిపంట నీరు అందక ఎండుతుందని, తక్షణమే సాగునీటిని విడుదల చేసి పంటను కాపాడాలని ఎమ్మెల్యే పద్మావతి సంబంధిత శాఖ అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. బుధవారం ఆకుపాములలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన ఆమెను మండలానికి చెందిన నాయకులు కీత రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, ఆయా గ్రామాలకు చెందిన రైతులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఫోన్‌లో అధికారులకు సమస్యను వివరించి సాగునీటిని విడుదల చేయాలని కోరారు.



సాగునీరు విడుదల చేయాలని అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

ఆగని ‘ఉపాధి’ వివాదాలు

- ప్రారంభించిన రోజే నిలిచిన ఉపాధిహామీ పనులు
- పని కల్పించాలని గ్రామస్తుల వేడుకోలు

చిలుకూరు : మండల కేంద్రమైన చిలుకూరు గ్రామంలో ఉపాధిహామీ పనులపై వివాదాలు, ఘర్షణలు ఆగడం లేదు. నిన్నామొన్నటి వరకు అధికారులకు ఫిర్యాదు చేయడం, వాట్సాప్ గ్రూప్‌లలో మాత్రమే జరిగిన వివాదాలు బుధవారం ఏకంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోనే పార్టీల నాయకుల మధ్య పెద్దఎత్తున వాగ్వాదాలు జరిగాయి. దీంతో పలువురు జోక్యం చేసుకొని సమస్యను సద్దుమనిగించారు. చిలుకూరు గ్రామంలో నెల రోజులుగా ఉపాధిహామీ పనులు కల్పించడంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అర్హత కలిగిన వారికి పనులు కల్పించకపోవడంతో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆత్మీయ భరోసా పథకానికి దూరం అయ్యారని వాదనలు జరుగుతున్నాయి. చిలుకూరులో జరిగిన ఉపాధి పనుల్లో పలువురిపై పలు అవినీతి ఆరోపణలు రావడం, పలువురు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. గ్రామంలో వివాదాలు రోజురోజుకు పెరుగుతుండడంతో ఉపాధిహామీ పనులు కల్పిస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగించారు. గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ అయిన తరువాత ఉపాధిహామీ పనులను అతడే చూస్తున్నారు. వివాదాలు రావడంతో అతడిని కూడా తొలగించి, ఆయన స్థానంలో గ్రామపంచాయతీ తీర్మాణంతో కనీసం నలుగురు సీనియర్ మేట్లను తీసుకుంటామని ఎంపీడీఓ, ఏపీఎం, గ్రామ కార్యదర్శి ఇటీవల చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. వారిపై పలు ఆరోపణలు రావడంతో వారిని తొలగించారు.



చిలుకూరులో ఉపాధిహామీ పనులపై వాగ్వాదం చేసుకుంటున్న పార్టీల నాయకులు

ముందస్తు సమాచారం లేక..

గ్రామంలో ఉపాధి పనులను రెండు రోజుల అనంతరం ప్రారంభిస్తున్నామని గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్ ప్రజాప్రతినిధులు గ్రూప్‌లో పెట్టారు. దీంతో పనులకు ఆర్‌ఎస్‌ఆర్ కాలనీకి చెందిన కూలీలు వచ్చారు. ఈ విషయం గ్రామంలో పలువురికి ముందస్తుగా తెలియకపోవడంతో పనులు జరిగే చోటకు వచ్చి నిలిపివేశారు. ఉపాధి పనులు కల్పిస్తున్నట్లు గ్రామంలో టమాకా వేయించకుండా, అందరికి చెప్పకుండా వాట్సాప్ గ్రూప్‌లలో పెట్టి పనులు కల్పించడమేమిటని నిలదీశారు. ఆత్మీయ భరోసా పథకానికి అర్హత ఉండి కూలీ దినాలు లేని వారికి ముందుగా పనులు కల్పించాలని డిమాండ్ చేయడంతో పనులు నిలిచిపోయాయి. ఈ ఘటనపై పలువురు గ్రామస్తులు కలెక్టర్‌కు, ఉపాధిహామీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయమై బుధవారం చిలుకూరు సెంటర్‌లో పలు పార్టీల నాయకుల మధ్య వివాదాలు జరిగాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి గ్రామానికి కొత్తగా సీనియర్ మేట్లను నియమించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పనులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలి

పెన్‌పహాడ్ : ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం చినగారకుంట తండాలో ఎండిపోయిన వరి పొలాలను సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, రైతులు ధరావత్ నగేష్, వీరన్న, బండి శ్రీనివాస్‌రెడ్డి, ధరావత్ లక్ష్మి, బీమ్లా, సైదులు, చాక్రియా, దస్రు నాయక్, నాగుచందర్, ఉప్పల రాంరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ఆలయానికి ఉత్సవమూర్తులు

అర్వపల్లి : ప్రతి ఏటా ధనుర్మాస ఉత్సవాలు పూర్తికాగానే జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి ఉత్సవమూర్తులను అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి తీసుకురావడం ఆనవాయితీ. అయితే ఉత్సవమూర్తులను తీసుకొచ్చాక ఇక్కడ దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. ఇక్కడ 18రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరిగాక తిరిగి ఉత్సవమూర్తులను, సేవలకు ఉపయోగించే వాహనాలను తిరిగి అక్కడి దేవాలయానికి తీసుకెళ్తారు. అందులో భాగంగానే మంగళవారం రాత్రి ఉత్సవమూర్తులను, సేవలకు ఉపయోగించే వాహనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బైరబోయిన రామలింగయ్య, ధర్మకర్తలు రాగి అనిల్, దల్వాయి రేఖశ్రీధర్, నిమ్మల కుమార్, దాసరి సోమయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

చివ్వెంల : ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగనున్నట్లు పేర్కొన్నారు. సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఉన్న అన్ని ఓట్లు పోలైనప్పటికీ సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ముగించకూడదని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిశీలన

మోతె : నేడు జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ రాంబాబు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలంలో 48మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎన్నికల అధికారులు తెలిపారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో ఈ నెల 28న నిర్వహించనున్న శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ప్రతి గిరిజనుడు, మహిళలు, యువతీ యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ కన్వీనర్ బానోతు తులసీరామ్‌నాయక్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ బానోతు బాబునాయక్, ధరావత్ నవీన్‌నాయక్, బానోతు భాస్కర్ నాయక్, భూక్యా పాండునాయక్, రాముడు, ప్రేమ్, యాంకూ, బాలు, మోహన్, గోవింద్, నాగేశ్వరరావు, నాగు, రవీందర్, బాలాజీ, నాగరాజు, చంటి, కోటేష్, సంతోష్‌నాయక్, శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

మునగాల : మండల కేంద్రంలో గల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 47వ వార్షికోత్సవం సందర్భంగా నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీగోవిందమాంబ సమేత, జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. తొలుత శ్రీగోవిందమాంబ, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వార్ల ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం పలువురు దంపతులు పీటలపై కూర్చోగా పురోహితులు బ్రహ్మశ్రీ బాణాల లక్ష్మణాచారి కల్యాణాన్ని వేద మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించగా వేలాదిమంది భక్తులు తిలకించారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధాన అర్చకులు బాణాల లక్ష్మణాచార్యులు, దేవాలయ కమిటీ సభ్యులు అనంతోజు సుభాష్‌చంద్రబోస్, ముత్యాల కృష్ణ, వెలది వెంకటప్పాచారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎలక ప్రతాపరెడి పాల్గొన్నారు.



స్వామి వారి ఎదుర్కోళ్లు నిర్వహిస్తున్న అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు

వైభవంగా శివపార్వతుల కల్యాణం..

మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో బుధవారం రాత్రి మహాశివరాత్రి వేడుకలలో భాగంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.